క్లుప్తంగా

తుడా నిధులతో ఆటో స్టాండ్ నిర్మాణం


పనులను పరిశీలిస్తున్న నాయకులు

పాకాల: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఆటో స్టాండ్‌ని తుడా నిధులతో నిర్మించనున్నారు. ఈ మేరకు గురువారం పనులను ప్రారంభించారు. సుమారు 50 అడుగుల పొడవు, 15 అడుగుల విస్తీర్ణంతో జరగనున్న నిర్మాణ పనులను వైఎస్సార్‌సీపీ నాయకులు, ఆటో యూనియన్ నేతలు పరిశీలించారు. నిర్మాణానికి సహకరించిన చంద్రగిరి ఎమ్మెల్యే, తుడా చైర్మన్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఆటో యూనియన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మునీర్, పార్టీ డివిజన్ అధ్యక్షుడు నంగా కపిలేశ్వర్‌రెడ్డి, గుండ్లూరి సురేష్, డాక్టర్ శివకుమార్, సోంపల్లి ఉమాపతి పాల్గొన్నారు.

విద్యార్థులకు న్యాయం చేయాలని వినతి


వీసీకి వినతిపత్రం ఇస్తున్న విద్యార్థి నాయకులు

తిరుపతి ఎడ్యుకేషన్: బీకామ్ విద్యార్థులకు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ, ఐద్వా నాయకులు గురువారం ఎస్వీయూ వీసీ ప్రొఫెసర్ కె.రాజారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ్, ఐద్వా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయంతి, సాయిలక్ష్మి మాట్లాడుతూ.. ఎస్వీయూ పరిధిలో నిర్వహించిన బీకామ్ నాలుగో సెమిస్టర్ ఆడిటింగ్ పరీక్షకు 846 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. వీరిలో 800 మంది వరకు విద్యార్థులు ఫెయిల్ అయినట్లు ఫలితాలు వెలువడ్డాయని, తక్షణమే సంబంధిత ఫలితాలను పరిశీలన చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని వీసీ దృష్టికి తీసుకొచ్చారు. దీనికి వీసీ స్పందిస్తూ పునఃపరిశీలన చేసి విద్యార్థులక న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

బుద్ధిమాంద్యం పిల్లలకు బిస్కెట్లు పంపిణీ

తిరుపతి కల్చరల్: పద్మావతిపురం పాస్ మనోవికస్ కేంద్రంలోని బుద్ధిమాంద్యం పిల్లలకు కాపు క్లబ్ అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో 10 రోజులకు సరిపడే బిస్కెట్ ప్యాకెట్లను గురువారం వితరణ చేశారు. కాపు క్లబ్ ప్రతినిధి బెల్లంకొండ సురేష్, పాస్ మనోవికాస కేంద్రం నిర్వాహకుడు మురళి పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు..

తిరుపతి కల్చరల్: ఏవన్ మస్తాన్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరుకులు, చీరలు పంపిణీ చేశారు. అనంతరం ముస్లింలకు తుడా రోడ్డులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా సాంస్కృతిక శాఖ విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్‌రెడ్డి, నాయకులు వరప్రసాద్, రాజశేఖర్‌రెడ్డి, దీపక్ యాదవ్, చెంగారెడ్డి, అబ్దుల్ రెహమాన్, చాంద్ బాషా పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన


ఎముకల సాంద్రత పరీక్ష చేస్తున్న సుకుమార్

తిరుపతి తుడా: శ్రీసాయి సుధా మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత (బీఎండీ) మెడికల్ క్యాంప్‌కు అనూహ్య స్పందన లభించింది. పలువురికి ఎముకల సాంద్రత పరీక్షలు నిర్వహించారు. ప్రముఖ వైద్య నిపుణుడు బి.సుకుమార్ మాట్లాడుతూ.. ముంబయికి చెందిన ఇంటస్ ఫార్మా లిమిటెడ్ కంపెనీతో ఉచిత బీఎండీ పరీక్షలను నిర్వహించామన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు నిఖిలేష్, నవీన్, హిమబిందు, ఫిజియో థెరపిస్ట్ సునీత, సుజాత, పార్వతి, రానా ప్రతాప్, శీను పాల్గొన్నారు.

మలబార్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఆలియా భట్



తిరుపతి కల్చరల్: అనిల్‌కపూర్, కరీనా కపూర్, కార్తీ వంటి ప్రముఖ సినీ నటులను తమ బ్రాండ్ అంబాసిడర్‌లుగా ఎంచుకున్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ ఈ జాబితాలోకి తాజాగా ప్రముఖ సినీనటి ఆలియా భట్‌ను తీసుకున్నట్లు ఆ సంస్థ చైర్మన్ అషర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆలియా భట్‌తో నిర్మించిన కంటెంట్ బ్రైడల్ ఆఫ్ ఇండియా -2023లో ప్రదర్శిస్తామని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పది దేశాల్లో 312 షోరూంలు, 6 అతిపెద్ద ఆభరణాల రిటైల్ వ్యాపార సంస్థగా ప్రఖ్యాత గాంచిన తమ సంస్థ 30వ వార్షికోత్సవం సందర్భంగా ఆలియా భట్ బ్రాండ్ అంబాసిడర్‌గా సంతకం చేయడం సంతోషకరమని పేర్కొన్నారు.

నవరత్నాలతో అన్ని వర్గాలకు లబ్ధి

- జగనన్నే మా భవిష్యత్తులో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి
- ప్రభుత్వ పాలనపై సంతోషం వ్యక్తం చేసిన ప్రజలు
- ముఖ్యమంత్రికి మద్దతుగా ఉంటామని స్పష్టీకరణ


తిరుపతి ఎర్రమిట్టలో జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్‌ను అంటిస్తున్న మహిళలు, పక్కన ఎమ్మెల్యే భూమన

తిరుపతి మంగళం: నవరత్నాలతో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతోందని.. సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అన్నారు. తిరుపతి 8వ డివిజన్ ఎర్రమిట్టలో గురువారం ‹జగనన్నే మా భవిష్యత్తు› కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లారు. ఏమి తల్లీ జగనన్న అందించిన సంక్షేమ పథకాలు పొందావా?, ప్రభుత్వ పాలన బాగుందా?, జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవడానికి మద్దతు ఇస్తావా? అంటూ ప్రశ్నించారు. దాంతో అదేమిటన్నా అలా అడుగుతారు.. జగనన్న లేకపోతే మాకు భవిష్యత్తే లేదు, మాకు ఇంత మంచి చేసిన జగనన్నను ఎలా వదులుకుంటామని స్థానిక మహిళలు ఎమ్మెల్యేతో చెప్పారు. ముఖ్యమంత్రికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఇష్టంగా జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్లను అంటించుకున్నారు.

రాష్ట్రంలో 87 శాతం మంది ప్రజలకు లబ్ధి

రాష్ట్రంలోని 87 శాతం మంది ప్రజలకు ఏదో ఒక పథకం ద్వారా సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగనన్నదేనని ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కసారిగా 7.5 లక్షల మంది వైఎస్సార్‌సీపీ శ్రేణులు, కార్యకర్తలు ప్రజల్లోనే ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తుండడం రాజకీయ చరిత్రలోనే ఓ సువర్ణ అధ్యాయమన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మునిరామిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు మురళి, పుష్ప, పార్టీ నాయకులు గఫూర్, చిన్న, గుణమ్మ, భాస్కర్, దొరస్వామి, పాండు, శరవణన్, రాజేష్, యశోద, విజయ ఆనంద్, రమణ పాల్గొన్నారు.

అందరి కృషి వల్లే తిరుపతికి మొదటి స్థానం

అందరి కృషి వల్లే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం రాష్ట్రంలోనే తిరుపతికి మొదటి స్థానం లభించిందని ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పద్మావతిపురంలోని ఎమ్మెల్యే నివాసంలో జేసీఎస్ అధ్యక్షుడు బాలిశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు ఎమ్మెల్యే భూమన, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డిలను ఘనంగా సత్కరించారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఏ కార్యక్రమం తలపెట్టినా అందులో తిరుపతి మొదటి స్థానంలో ఉంటుందని జేసీఎస్ అధ్యక్షుడు కిషోర్ తెలిపారు. బాధ్యతగా తీసుకుని చేయడంతోనే తిరుపతికి రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, 47వ డివిజన్ సచివాల కన్వీనర్లు కోటి ముద్రరాజ్, అమృతవల్లి, గోపి, పార్టీ నాయకులు రమేష్, సూరి, ఎన్వీ సురేష్‌రాయల్, జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

రెడ్డివారి రాజశేఖర్‌రెడ్డికి సత్కారం

తిరుపతి పద్మావతిపురంలోని ఎమ్మెల్యే నివాసంలో మాజీ ఎమ్మెల్యే రెడ్డివారి రాజశేఖర్‌రెడ్డి భూమనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరువురు ఆప్యాయంగా పలకరించుకుంటూ దివంగ నేత వైఎస్. రాజశేఖరరెడ్డి పాలనలోని అనుబూతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం రెడ్డివారి రాజశేఖర్‌రెడ్డిని కరుణాకరరెడ్డి సత్కరించారు.

ఉత్సాహంగా జగనన్నే మా భవిష్యత్తు


కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

పాకాల: మండలంలోని మద్దినాయనపల్లె పంచాయతీ ఓబుశెట్టివారిపల్లె, పెద్ద హరిజనవాడ, ఐయ్యవారిపల్లె గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ లబ్ధిని వివరించి ప్రభుత్వ పాలనపై అభిప్రాయాలు సేకరించారు. అనంతరం వారి సమ్మతితో స్టిక్కర్లు అంటించారు. జెడ్పీటీసీ సభ్యురాలు నంగా పద్మజారెడ్డి, నాయకులు మొగరాల హరిప్రసాద్, నంగా బాబురెడ్డి, గిరిధర్‌రెడ్డి, లక్ష్మీ సుధ, చక్రపాణినాయుడు పాల్గొన్నారు.

జగనన్నతో సంక్షేమం మీ ఇంటే


21వ డివిజన్‌లో కరపత్రాలు అందజేస్తున్న డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి, కార్పొరేటర్ ఈశ్వరమ్మ


పోస్టల్‌కాలనీలో రంజాన్ కానుక అందజేత

- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి
- 21వ డివిజన్‌లో గడపగడపకు మన ప్రభుత్వం

తిరుపతి మంగళం: ముఖ్యమంత్రి జగనన్నతో సంక్షేమ పథకాలు ఇంటి ముంగిటకే చేరుతున్నాయని తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి అన్నారు. తిరుపతి 21వ డివిజన్‌లోని వెస్ట్‌చర్చ్ వద్ద కార్పొరేటర్ ఈశ్వరితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. జగనన్న ప్రభుత్వం నాలుగేళ్ల ప్రగతి, అందించిన సంక్షేమ పథకాలను స్థానికులకు వివరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జగనన్న అధికారంలోకి వచ్చాక కరోనా కష్టాలు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సమయానికి సంక్షేమ పథకాలను అందించారని తెలిపారు. అలాంటి నాయకుడు అధికారంలో ఉంటేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నకు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మబ్బు నాథమునిరెడ్డి, తిమ్మారెడ్డి, కుమార్, మనోహర్ రెడ్డి, డిష్ చంద్ర, అనీల్, నాగరాజ్, జీవన్, రెడ్డి రాణి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా అందజేత

తిరుపతి 3వ డివిజన్ శ్రీనివాసపురంలోని తోఫిక్‌మసీదులో కార్పొరేటర్ తమ్ముడు గణేష్, పార్టీ డివిజన్ అధ్యక్షుడు వెంకటేస్‌రాయల్ ఆధ్వర్యంలో డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి ముస్లింలకు రంజాన్ తోఫా అందజేశారు. రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు మునిరెడ్డి, కుమార్, దామోదర్‌రెడ్డి, పాండు, రాజేష్, సలీమ్, కలీమ్, అబ్దుల్లా పాల్గొన్నారు.

ఉన్నత విద్యలో మాతృభాష ప్రాధాన్యతపై హర్షం

తిరుపతి ఎడ్యుకేషన్: డిగ్రీ, పీజీ వంటి ఉన్నత విద్యలో మాతృభాషకు ప్రాధాన్యత కల్పించడంపై అఖిల భారతీయ శైక్షిక్ మహాసంఘ్(ఏబీఎస్ఎస్ఎం) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ వైవీ రామిరెడ్డి, డాక్టర్ గంగినేని రంగనాథ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మాతృభాషకు ప్రాధాన్యత కల్పిస్తూ యూజీసీ చైర్మన్ మామిడాల జగదీష్‌కుమార్ దేశంలోని విశ్వవిద్యాలయాల వీసీలకు ఉత్తర్వులు విడుదల చేయడంపై ఆనందం వ్యక్తం చేశారు. జాతీయ నూతన విద్యా విధానాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు, ఉన్నత విద్యలో విద్యార్థుల ప్రవేశ శాతాన్ని పెంచేందుకు ఈ నిర్ణయం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఉన్నత విద్యలో ఇంగ్లిష్ మీడియం ఉన్నప్పటికీ విద్యార్థులు మాతృభాషలో పరీక్షలు రాసే వెసులుబాటు ఉంటుందన్నారు.

ఏఐబీఈఏ వ్యవస్థాపక దినోత్సవం


కేక్ కట్ చేస్తున్న బ్యాంక్ ఉద్యోగులు

తిరుపతి అర్బన్: ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐబీఈఏ) 78వ వ్యవస్థాపక దినోత్సవాన్ని తిరుపతిలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. పాస్ మనోవికాస్ కేంద్రంలోని పిల్లలకు అల్పాహారంతోపాటు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం తిరుపతిలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ వద్ద ఉద్యోగులు కేక్ కట్ చేశారు. తిరుపతి బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ ప్రధాన కార్యదర్శి జే.ధన్వంత్‌కుమార్, అధ్యక్షులు విజయకుమార్, సభ్యులు భాస్కర్, నరసింహులు, జనార్దన్, నందగోపాల్, యగ్నేష్‌బాబు, సుమలత పాల్గొన్నారు.

వైద్యానికి మతం రంగు పులమొద్దు

తిరుపతి కల్చరల్: స్విమ్స్ ఆస్పత్రిలో 142 పోస్టుల భర్తీకి సంబంధించిన వ్యవహారంలో మతం రంగు పులుముతూ బీజేపీ అడ్డుకోవడం విడ్డూరమని, బీజేపీ వైఖరిని సీపీఎం తీవ్రంగా ఖండిస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి.నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. స్విమ్స్ ఆస్పత్రిలో 14 మంది ప్రొఫెసర్లు, 41 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, 87 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి టీటీడీ ఈనెల 17న నోటిఫికేషన్ విడుదల చేసిందని గుర్తు చేశారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలకు లోబడి రిజర్వేషన్ ప్రాతిపదికన ఖాళీలు భర్తీ చేయాలని నోటిఫికేషన్‌లో పేర్కొందని తెలిపారు. అయితే హిందూయేతరలను డాక్టర్లుగా నియమించవద్దని బీజేపీ కోరడం సరికాదని పేర్కొన్నారు.

ముస్లింలకు మోహిత్‌రెడ్డి ఇఫ్తార్ విందు


చంద్రగిరి బీడీ కాలనీ మసీదులో ముస్లింలతో కలిసి దువా చేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- మత గురువులకు రూ.6.30 లక్షల అందజేత
- వారితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు
- కృతజ్ఞతలు తెలిపిన ముస్లింలు

తిరుపతి రూరల్: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముస్లింలకు తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా మసీదుల వారీగా ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేస్తున్నారు. నియోజకవర్గం పరిధిలోని మొత్తం 63 ముస్లిం మత గురువులకు రూ.6.30 లక్షలను అందజేశారు. గురువారం చంద్రగిరి పట్టణంలోని బీడీ వర్కర్స్ కాలనీలో మసీదు వద్దకు చేరుకున్న మోహిత్ రెడ్డికి మత గురువులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ముస్లింలతో కలిసి ప్రార్థనలు, సహపంక్తి భోజనం చేశారు. అల్లాహ్ చల్లగా చూడాలని దీవెనలు అందించారు. మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులో అన్ని మతాల వారు పాల్గొనడం సంతోషించతగిన విషయమన్నారు. ఉపవాసదీక్షతో అల్లాహ్‌ను ప్రార్థించడం వల్ల అందరికీ మంచి జరుగుతుందన్నారు. మసీదు పెద్దలను గౌరవించడం, వారి ఆశీస్సులు పొందడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నట్లు వెల్లడించారు.

ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు

ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించడంపై లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మోహిత్ రెడ్డి అందరూ సంతోషంగా పండుగ చేసుకోవాలన్న ఆలోచనతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన సొంత నిధులు రూ.3.40 కోట్లతో 16 వేల కుటుంబాలకు కానుకను అందించారని తెలిపారు.

విందు, భలే పసందు

ముస్లిం మత పెద్దల ప్రార్థనలు, గురువల సత్కారాలతో బీడీకాలనీ మసీదు వద్ద సందడి నెలకొంది. అనంతరం రకరకాల వంటకాలతో తయారైన విందుకు హిందు, ముస్లింలు హాజరయ్యారు. రుచికరమైన వంటలతో పసందైన భోజనం తయారు చేసిన స్థానిక ప్రజా ప్రతినిధులకు, ఎమ్మెల్యే చెవిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి, ఎంపీటీసీ బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, మస్తాన్, ఔరంగజేబు, అజీద్, సోను, ఎతిమిషా, ఇనయతుల్లా, రఫీ పాల్గొన్నారు.

చెవిరెడ్డి రంజాన్ కానుకల పంపిణీ


రంజాన్ తోఫాను అందజేస్తున్న సర్పంచ్

తిరుచానూరు(చంద్రగిరి): రంజాన్ సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి రంజాన్ కానుకను తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి ముస్లింలకు అందజేశారు. తిరుచానూరు పంచాయతీ కార్యాలయంలో గురువారం రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం జరిగింది. సుమారు రూ.3.40కోట్లతో నియోజకవర్గంలోని సుమారు 16వేల ముస్లిం కుటుంబాలకు ఎమ్మెల్యే రంజాన్ తోఫాను అందజేశారని తెలిపారు. కష్టసుఖాల్లో ప్రజలకు చేదోడువాదోడుగా ఉంటున్న ఎమ్మెల్యేకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

రామచంద్రాపురం: మండలంలోని నూతిగుంట ప ల్లె, కూనేపల్లె ప్రాథమిక పాఠశాలలను ఎంఈఓ వెంకటసుబ్బమ్మ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని పలు రికార్డులు, సమ్మేటివ్ పరీక్షలు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా ప్ర ణాళిక రూపొందించుకుంటూ విద్యాబోధన చేయా లన్నారు.

వేగంగా గంగమ్మగుడి రోడ్డు పనులు


పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూమన, మేయర్ శిరీష

తిరుపతి తుడా: తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ గుడి మాస్టర్ ప్లాన్ రోడ్డు విస్తరణ పనులను వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణతో కలిసి గురువారం పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగర అభివృద్ధి, ప్రజా రవాణా మెరుగు, గంగమ్మ గుడి జాతర కోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం మాస్టర్ ప్లాన్ రోడ్డు పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ రోడ్డు అభివృద్ధి చెందితే తిరుపతి నడిబొడ్డున విశాలవంతమైన రోడ్డు ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. మార్కింగ్ చేసినంతవరకు కచ్చితంగా తొలగించే ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మరో 10 రోజుల తర్వాత గంగమ్మకు మహా కుంభాభిషేకం జరుగుతుందనే విషయాన్ని గుర్తు చేస్తూ అంతలోపు పనులన్నీ పూర్తి కావాలన్నారు. ఆయన వెంట స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్‌కే బాబు, నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, పాలగిరి ప్రతాపరెడ్డి, దొడ్డారెడ్డి మునిశేఖర్ రెడ్డి, ఉదయ్ వంశీ, చింత భరణియాదవ్, తులసీయాదవ్, రమేష్‌యాదవ్, మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డీఈఈ దేవిక ఉన్నారు.

అమెనిటీ కాంప్లెక్స్ పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న కమిషనర్ హరిత

తిరుపతి తుడా: నగరంలోని కపిలతీర్థం కూడలి వద్ద స్మార్ట్ సిటీ నిధులతో నిర్మిస్తున్న అమెనిటీ కాంప్లెక్స్(వాణిజ్య భవన సముదాయం) నిర్మాణ పనులను నగరపాలక సంస్థ కమిషనర్ డి.హరిత గురువారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరపాలక సంస్థకు ఆదాయం వచ్చేలా సుమారు రూ. 2 కోట్లతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. పనులు పూర్తి అయిన వెంటనే అద్దె ప్రాతిపదికన ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, బాలాజీ ఉన్నారు.

కేసులను త్వరితగతిన పరిష్కరించాలి


రికార్డులను పరిశీలిస్తున్న వెస్ట్ డీఎస్పీ నరసప్ప

తిరుపతి రూరల్: కేసులను త్వరితగతిన పరిష్కరించాలని తిరుపతి వెస్ట్ డీఎస్పీ నరసప్ప అన్నారు. తిరుపతి వెస్ట్ డీఎస్పీ కార్యాలయంలో గురువారం సబ్ డివిజన్ పరిధిలోని సర్కిల్ వారీగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా సర్కిల్స్ పరిధిలో ఎన్ని కేసులు నమోదయ్యాయి, పెండింగ్‌లో ఉన్న కేసుల పరిస్థితి, ఆలస్యానికి కారణాలపై చర్చించారు. కేసు నమోదైన తర్వాత నిర్దేశించిన ప్రకారం పరిష్కరించాల్సిన బాధ్యత సీఐలు, ఎస్ఐలపైనే ఉందన్నారు. ఆయా స్టేషన్ల పరిధిలో విజిబుల్ పోలిసింగ్, బీట్లను బాధ్యతతో పర్యవేక్షణ చేయాలన్నారు. కేసుల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో సీఐలు సురేంద్రరెడ్డి, రాజశేఖర్, తులసీరాం, ఓబులేసు, రవీంద్ర పాల్గొన్నారు.

నైపుణ్యాలను పెంచుకుంటే ఉజ్వల భవిష్యత్తు


మహిళా వర్సిటీ విద్యార్థినులు, అధ్యాపకులతో కెనెడా ప్రొఫెసర్లు

తిరుపతి ఎడ్యుకేషన్: ఆధునిక ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థినులు చదువుతో పాటు యాజమాన్య నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మహిళా వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్.రజని తెలిపారు. వర్సిటీలో 20 రోజులుగా బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థినులకు కెనడాకు చెందిన ఇద్దరు ప్రొఫెసర్లుచే నిర్వహించిన శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ప్రసంగించారు. శిక్షణ ద్వారా బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థినులు భవిష్యత్తులో కంపెనీల స్థాపనకు అనుగుణమైన పరిస్థితులు, అవకాశాలను ఎలా అందిపుచ్చుకోవాలో తెలుసుకున్నారన్నారు. పరిశ్రమల స్థాపనకు సంబంధించి కెనడా ప్రొఫెసర్లు బ్రెండా స్టోక్స్, సబ్రినా రాయ్ అన్ని అంశాలతో విద్యార్థినులకు అవగాహన కల్పించారని తెలిపారు. అనంతరం కెనెడా ప్రొఫెసర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ కళాశాల డీన్ ప్రొఫెసర్ కె.అనురాధ, ఇంటర్నేషనల్ డీన్ విజయలక్ష్మి, మేనేజ్‌మెంట్ విభాగాధిపతి బి.విజయలక్ష్మి, ఎస్. శ్రీరజిని, పి.రూప, యువశ్రీ పాల్గొన్నారు.

గోవింద ధామం తరహాలో తిరుచానూరు శ్మశానం


మాట్లాడుతున్న సర్పంచ్ రామచంద్రారెడ్డి


పూర్తయిన శ్మశాన వాటిక ప్రహరీ నిర్మాణం

-రూ.1.5 కోట్లతో అభివృద్ధి పనులు

తిరుచానూరు(చంద్రగిరి): తిరుపతిలోని గోవింద ధామం తరహాలో తిరుచానూరు శ్మశాన వాటికను అభివృద్ధి చేస్తున్నట్లు సర్పంచ్ కీరకట్టు రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం పనులను పరిశీలించారు. వేగవంతంగా పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. చాలా ఏళ్లుగా తిరుచానూరు శ్మశాన వాటికకు ఆనుకుని నిరుపయోగంగా ఉన్న సుమారు ఎకరా ప్రభుత్వ స్థలాన్ని అభివృద్ధి చేయడానికి ఇప్పటికే పూనుకున్నట్లు తెలిపారు. చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తిరుపతి రూరల్ ఎంపీపీ మోహిత్ రెడ్డి సహకారంతో సుమారు రూ.1.5 కోట్ల వ్యయంతో ఈ శ్మశానాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. పంచాయతీ నిధులతో సుమారు రూ.30 లక్షలకు పైగా నిధులు వెచ్చించి, ఎకరా స్థలానికి ప్రహరీ గోడను, 9 అడుగుల పరమ శివుడు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తుడా, పంచాయతీ, దాతల సహకారంతో విద్యుత్ దహనవాటికలు, కర్మక్రియలు జరుపుకోవడానికి ప్రత్యేకమైన షెడ్డు, నీటి సౌకర్యం, పచ్చదనం ఉట్టిపడేలా మొక్కల పెంపకం చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు.

యువకవి అంజనాద్రికి సత్కారం

తిరుచానూరుకు చెందిన ప్రముఖ రచయిత, కవి అంజనాద్రి(అంజి) ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ‹వరల్డ్ రికార్డు ప్రశంసా జ్ఞాపిక› తీసుకున్న సందర్భంగా సర్పంచ్ రామచంద్రా రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నాయకుడు శ్రీధర్‌రెడ్డి, పార్టీ నాయకులు ఆయన్ను ఘనంగా సత్కరించారు.